సూర్య

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

బుధవారం10 జనవరి 2024 పేజీలు 8


### ప్రభుత్వ భూమిలో అక్రమంగా

# టేకుమాన్లు నరికివేత

## - రూ.4 కోట్ల విలువ - అధికారుల కుమ్మక్కు



**గూడూరు, మేజర్‌న్యూస్** డివిజన్ పరిధిలోని కడివేడు రెవెన్యూలో జరిగిన అక్రమ కలప కుంభకోణంలో అధికారులు, కొందరు గ్రామస్తులు కుమ్మక్కై స్వాహా చేయడం చర్చనీయాంశంగా మరింది. చిల్లకూరు మండల కడివేడు రెవెన్యూ పరిధిలోని గుత్తావారిపాళెం గ్రామం వద్ద 741, 743-2నుండి 800 సర్వే నంబర్లలో గల భూముల్లో కొందరు అక్రమంగా సాగు చేసినట్లు గుర్తించి ఆ భూములను అప్పటి తహసిల్దార్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆర్‌సిబి 22/2021న తేది 28/1/21న చిల్లకూరు పోలీస్ స్టేషన్‌లో రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. మండల ఆర్ఐ, విఆర్‌ఓల నివేదికలను ప్రభుత్వ భూములు అని హెచ్చరిక బోర్డులు కూడ ఏర్పాటు చేశారు. ఆ భూముల్లోకి హెచ్చరిక బోర్డులు తొలగించి మామిడి, టేకు మాన్లు స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నం చేశారని వాళ్లపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొనడం జరిగింది. గతంలో కూడ ఆర్‌సిబి 97/2016 తేది 4/3/2016న పోలీసులకు ఫిర్యాదు చేసి ఉన్నారు. వారిచ్చిన ఫిర్యాదు మేరకు అక్రమంగా చెట్టు కొట్టినట్లుగా వారిపై ఎఫ్ఐఆర్ నంబర్ 16/20121 28/1/21 తేదిన కేసు నమోదు చేయడం జరిగింది. అయితే కొద్ది రోజులుగా వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉన్న ఆక్రమణదారులు ఇటీవల ఆ భూముల్లోకి అక్రమంగా ప్రవేశించి టేకు చెట్లను నరికి వేసినట్లు తెల్సింది. ప్రభుత్వ హెచ్చిరిక బోర్డులను తొలగించిన ఆక్రమణదారులు ఆ భూముల్లోని దాదాపు 90 టేకు చెట్లను అక్రమంగా ప్రవేశించి నరికి విక్రయించినట్లు తెల్సింది. ఈ టేకు చెట్ల విలువ దాదాపు 4 కోట్ల రూపాయలు వరకు ఉంటుందని టింబర్ డిపో నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఆ చెట్లు నలభై సంవత్సరాలపైనే ఉంటుందని పేర్కొంటున్నారు. ఈ భూములు గతంలో సీలింగ్‌లో వదిలనవి కావడం విశేషం. ఈ చెట్లు నరికివేతలో చిల్లకూరు రెవెన్యూ అధికారుల ప్రమేయం కూడ ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పనిచేసిన అధికారులు ఆ భూములు ప్రభుత్వ భూములని నిర్ధారించి స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తే... ప్రస్తుత అధికారులు ఏ విదంగా ఆ భూముల్లో అక్రమంగా చెట్లు నరికేందుకు ఎలా అనుమతి ఇస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఆక్రమణదారులతో కుమ్మక్కు అవడం వల్లనే విలువైన చెట్లు నరికి వేశారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికే ఈ గ్రామంలో ప్రభుత్వ భూమిని

మిగతా 2లో

# సైకిల్ ఎక్కేందుకు "మాగుంట" రెడీ..!!

## - టిడిపి నాయకులతో రహస్య మంతనాలు - ఆదాలతోనూ ఆయన భేటీ



**నెల్లూరు, మేజర్ న్యూస్** ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలుగుదేశం పార్టీలోకి చేరుతున్నారా.. దీనికి రంగం సిద్ధం చేసుకుంటున్నారా.. పరిస్థితులు చూస్తుంటే అలాగే కనిపిస్తున్నాయి.. గత కొద్ది నెలలుగా మాగుంట పార్టీ మారుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతున్న నేపథ్యంలో మంగళవారం నెల్లూరు లోని తన కార్యాలయంలో టిడిపి నాయకులతో భేటీ అయ్యారు. వీరి కలయిక ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే టిడిపి లో ఎప్పుడు చేరుతున్నారు.. ఆయనతోపాటు జిల్లా నుండి ఎవరెవరు సైకిల్ ఎక్కబోతున్నారన్నదానిపై జిల్లాలో చర్చ సాగుతోంది. మొదటి నుండి మాగుంట వైకాపా అధిష్టానం తో పెద్దగా సఖ్యత లేదు. దీంతో ఆయన అప్పుడప్పుడు పార్టీపై తనకున్న అసంతృప్తిని వెళ్లగకుతూ వచ్చారు. మాగుంట శ్రీనివాస్ రెడ్డి తో పాటు తన కుమారుడు కూడా టిడిపి నుండి పోటీ చేస్తున్నట్లు పుకార్లు ఋషి కార్లు చేస్తున్నాయి. ఈ క్రమంలో టిడిపి నాయకులతో పాటు నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి తో మాగుంట భేటీ కావడం పలు అనుమానాలకు దారితీస్తోంది. మొత్తం మీద మాగుంట వ్యవహారం అధికార పార్టీలో ప్రకంపనలు రేపుతోంది

# రూరల్ అభివృద్ధిలో వెనక్కి తగ్గేదేలేదు - ఎంపీ ఆదాల

- ఎస్సీసీ కాలనీలో రూ.1.60కోట్లతో సీసీ రోడ్లు ఏర్పాటుకు ఎంపీ శంకుస్థాపన
- 32వ డివిజన్లో అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన
- రూరల్ లో సంక్షేమంతో పోటీపడుతున్న అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలు
- నెల్లూరు రూరల్ నుంచి తను ఆశీర్వదించాలన్న ఆదాల
- జన సంద్రమైన 32వ డివిజన్ ఎస్సీసీ కాలనీ



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ నియోజకవర్గంను అన్నివిధాల అభివృద్ధి పరిచే విషయంలో ఏమాత్రం వెనకకు తగ్గేదేలేదని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి చేశారు. నేను ఎక్కడ ఉన్నా అభివృద్ధినే ఆకాంక్షిస్తానని, వివాదాల జోలికి వెళ్ళనని, తనకు మంచి చేయడం తప్ప అరాచక పాలన చేతకాదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. రూరల్ ప్రాంతంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ కార్యక్రమాలతో నేడు అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి నిర్మాణ పనులు పోటీ పడుతున్నాయని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటివరకు ఆరున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి నిర్మాణ పనులకు పూర్తి చేయడం జరిగిందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా అవసరమైన మాస్టర్ ప్రణాళికలను రూపొందించి ప్రగతిపథం వైపు అడుగులు వేస్తున్నామని ఎంపీ ఆదాల తెలిపారు. ఈ మేరకు ఆయన నెల్లూరు రూరల్

మిగతా 2లో

### ఫలించిన యువ ఎంపీ కృషి...

# ఎస్వీయూకు నైలెట్



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్ :** తిరుపతి యువ ఎంపీ డాక్టర్ గురుమూర్తి కృషి ఫలించింది. తిరుపతిలో కొలువైన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ఎన్ఐఈఎల్ఐటీ (నైలెట్) ఏర్పాటుకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్

మిగతా 2లో

# ఫలించిన యువ ఎంపీ కృషి... ఎస్వీయూకు నైలెట్



అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (నైలెట్) కేంద్రాన్ని సాధించేందుకు కొంత కాలంగా ఎంపీ అవిశ్రాంత పోరాటం చేస్తున్నారు.

అనేక దఫాలు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రితో పాటు సంబంధిత ఉన్నతాధికారులకు వినతిపత్రాలు ఇవ్వడంతో పాటు, ఆ కేంద్రం ఏర్పాటు ఆవశ్యకతను మంత్రి వివరించారు. ఆయన విజ్ఞప్తి మేరకు నైలెట్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేశారు. కమిటీ నివేదిక మేరకు తిరుపతిలో నైలెట్ ఏర్పాటుకు కేంద్రం సమ్మతించడంలో నిధులు మంజూరు చేసి ముందడుగు వేసింది.

ఎస్వీయూలో రూ.8.5 కోట్ల నిధులతో నైలెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే బాధ్యతల్ని చెన్నై నైలెట్ వారికి కేంద్ర ప్రభుత్వం అప్పగించింది. దేశంలో ఎక్కడ లేని విధంగా సెమికండక్టర్స్ తయారీకి తిరుపతి నైలెట్ ప్రత్యేక చొరవ చూపనుందని అలాగే ప్రపంచస్థాయి విద్యా ప్రమాణాల శిక్షణ, గుర్తింపు సేవలను అందించడం ద్వారా ఇన్ఫర్మేషన్, ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్స్ టెక్నాలజీ అనుబంధ రంగాల్లో నాణ్యమైన మానవ వనరులను ఉత్పత్తి చేయడం నైలెట్ ప్రధాన లక్ష్యం అని ఎంపీ గురుమూర్తి తెలిపారు. నైలెట్ ఏర్పాటుతో తిరుపతికి అత్యాధునిక సాంకేతిక కోర్సులను తీసుకొచ్చిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రానికి ఎలక్ట్రానిక్, కమ్యూనికేషన్స్‌కు సంబంధించిన అధునాతన విద్యా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చూపిన చొరవ అభినందనీయమన్నారు.

వృత్తి విద్యా కోర్సుల తోపాటు మారూతున్న టెక్నాలజీ రంగంలో ఉద్యోగ అవకాశాల కోసం కోర్సులు నేర్చుకోనేందుకు హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి ప్రధాన నగరాలకు ఇంతకాలం వెళ్లేవాళ్లమన్నారు. ఇకపై తిరుపతిలోనే ఆ కోర్సులను నేర్చుకునే వెసలుబాటు లభించిందన్నారు. అలాగే తైవాన్, జపాన్, చైనా, కొరియా వంటి దేశాలతో ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు విదేశాల్లో కూడా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని తిరుపతి ఎంపీ తెలిపారు. ఈ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేసిన మూడేళ్ల నుంచి సంవత్సరానికి సుమారు 1000 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చే సౌకర్యం ఉంటుందని తెలిపారు. నైలెట్ ఏర్పాటుకు సహకరించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కి తిరుపతి ఎంపీ గురుమూర్తి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా కో కన్వీనర్ జన్మదిన వేడుకలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని పునబాక గ్రామానికి చెందిన సూళ్లూరుపేట నియోజకవర్గ వైస్సార్సీపీ సోషల్ మీడియా కో కన్వీనర్ ఇలుపూరి నాగరాజు 27 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వైస్సార్సీపీ మహిళ నాయకురాలు చెన్నూర విజితా రెడ్డి కో కన్వీనర్ నాగరాజు ను శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆరోగ్యంగా వర్ధిల్లాలని, కో కన్వీనర్ పదవి నుండి రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు రావాలని మెండుగా ఆశీర్వదించారు.రానున్న ఎన్నికల్లో సోషల్ మీడియా గట్టిగా పనిచేసి నియోజకవర్గంలో వైస్సార్సీపీ జెండాని ముచ్చటగా మూడో సారి ఎరగవేసేవిధంగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నియోజకవర్గ సోషల్ మీడియా సైనికులు వంశీ, సాయి, సౌటూరు నాగరాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కూడా జగన్‌ని తిడుతున్నాడు.

**ఒక చేత్తో ఇచ్చి,రెండో చేత్తో పందింతలు లాక్కుంటున్నాడు**

**మన నెత్తి మీద రూ. 13 లక్షల కోట్లు అప్పు పెట్టాడు**

**పరిశ్రమలు లేవు,టూరిజం డెలవప్ లేదు**

**ఇన్ కమ్ ఉంటేనే,ప్రభుత్వాలు బాగుంటాయ్**

**చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం**

**మాజీ మంత్రి పొంగూరు నారాయణ.**

**నెల్లూరు మేజర్ న్యూస్:**అనేక అప్పులు చేసి,మన నెత్తి మీదీ రూ. 13 లక్షల కోట్ల రూపాయలు అప్పు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ మంత్రి, నగర నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ ఎద్దేవా చేశారు. నెల్లూరు నగరం 10 డివిజన్ ఉస్మాన్ సాహెబ్ పేట తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు తిరుమలనాయుడు, టీడీపీ నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నారాయణకి పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా నారాయణ ఇంటింటికెళ్లి,టీడీపీ చేసిన అభివృద్ధి తెలియజేస్తూ,గత ఐదేళ్లుగా వైసీపీ చేస్తోన్న అరాచకాలు,దౌర్జన్యాలుదుర్మార్గాలుదోపిడీలను వివరించారు. ఈ సందర్భంగా పొంగూరు నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆటో డ్రైవర్ సైతం తిడుతున్నాడని అన్నారు. ఒక చేత్తో ఇచ్చి,రెండో చేత్తో పదింతలు లాక్కుంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా దగ్గర లాక్కొని,మాకివ్వడం ఎందుకని ప్రశ్నిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక స్థితి పెరిగేటట్టుగా వారి పాలసీలు చేయాలన్నారు. ప్రభుత్వాలు ఉండేది అసెంబ్లీలో పాలసీలు చేయటానికేనన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, నాయకులతో చర్చించి ప్రజలకి ఏం అవసరమో చేయటానికే ప్రభుత్వాలు ఉండేదన్నారు. ఏ ప్రభుత్వం అయినా మనుగడ సాధించాలన్నా,ముందుకు పోవాలన్నా,ప్రజల సంక్షేమం, ప్రజల ఆర్థిక అభివృద్ధి ఆలోచించాలంటే ఖచ్చితంగా డెవలప్‌మెంట్ యాంగిల్ ఆలోచించాలన్నారు. డెవలప్ మెంట్ అంటే,ఆ రాష్ట్రంలో గానీ,ఆ జిల్లాలో కానీ,ఆ నియోజకవర్గంలో కానీ,పరిశ్రమలు రావాలన్నారు. పరిశ్రమలు రాకపోతే,ఇన్‌కమ్ రాదన్నారు. ఇన్ కమ్ రానప్పుడు ప్రభుత్వాలు ఏమి చేయలేవన్నారు. ఇప్పుడు జగన్ పరిస్థితి అదేనని తెలిపారు. పరిశ్రమలు తీసుకురాలేదని,టూరిజం డెవలప్ చేయలేదని ఆరోపించారు. దీంతో మన నెత్తి మీద జగన్మోహన్‌రెడ్డి రూ. 13 లక్షల కోట్లు అప్పు భారాన్ని పెట్టేడాని విమర్శించారు. అది తీర్చాల్సిన బాధ్యత మనదేనన్నారు. చంద్రబాబునాయుడు ఇతర దేశాలు నుంచి మన రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశారన్నారు. అలా చేయటం వల్లే, అప్పుడు ఇన్ కమ్ డవలప్ అయిందని గుర్తు చేశారు. ఇన్ కమ్ డెవలప్ కావడం వల్ల,2014 నుంచి 2019 వరకు ప్రజల మీద ఎలాంటి భారాలు మోపలేదని,ట్యాక్స్ లు కూడ వేయలేదన్నారు. అలాగే కరెంటు బిల్లు కూడా ఒక్క పైసా కూడా పెంచలేదని స్పష్టం చేశారు. 132 సంక్షేమ పథకాలను ప్రజలకి అందించిన ఏకైక ప్రభుత్వం టీడీపీయేనన్నారు. ఈ ప్రభుత్వం దివాలా తీసే ప్రభుత్వంగా మారిందని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంలో నెల్లూరు సిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. చక్కటి ఎన్టీఎన్ రోడ్లు, అండర్ గ్రౌండ్ సిస్టమ్, డ్రింకింగ్ వాటర్, పార్కులు, నెక్లెస్ రోడ్డు, అన్నా క్యాంటీన్లు, చక్కటి ఏసీ బస్టాండ్లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు వేశామన్నారు. దీనివల్ల సొంత ఆస్తి విలువ ఎంతో పెరిగిందని...దీంతో వాళ్ల ఆనందానికి హద్దులేవన్నారు. చంద్రబాబునాయుడు అనేక పరిశ్రమలు తీసుకురావడం వల్లే, హైదరాబాద్ అంత అభివృద్ధి జరిగిందన్నారు. 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని... మళ్లీ చంద్రబాబునాయుడు రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకురావడం ఖాయమన్నారు. ప్రజలందరికి సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, జిల్లా తెలుగు యూత్ అధ్యక్షుడు కాకర్ల తిరుమల నాయుడు, 10వ డివిజన్ అధ్యక్షుడు కాకర్ల వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ దాసరి మల్లికార్జున రావు, సెక్రటరీ మెరం శ్రీనివాసులు యాదవ్, బూత్ కన్వీనర్ ఎర్ర వెంకట్రావు,కోట నరేష్, రవి, సురేష్, బి ఎల్ ఎ శ్రీమన్నారాయణ,కోట శ్రీనివాసులు,గురుప్రసాద్, సోమిశెట్టి వెంకటేశ్వర్లు ,టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమంగా టేకుమాన్లు నరికివేత

కొద్ది రోజులుగా అక్రమంగా అడవి మొక్కలు తొలగిస్తున్నా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎవరికోసమో చర్యలు చేపట్టినట్లు సిబ్బందిని హడావిడి చేయడం అనంతరం ఆక్రమణలు యధావిధిగా చేస్తున్నారు. దీనికితోడు ఇదే సర్వే నంబర్‌లలో కొందరు దాదాపు 40 ఎకరాలకు ఆక్రమణదారులకు రెవెన్యూ అధికారులు స్కెచ్‌లు, వారి ఆక్రమణకు సాయమందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కోర్టులో కూడ కొందరు ఫిర్యాదు చేయగా దానిపై కోర్టులో నంబరు కూడ వచ్చినట్లు తెల్సింది. అయితే ఈ వ్యవహారంలో అక్రమంగా వ్యవహరించినన రెవెన్యూ అధికారులు ఆక్రమణదారుల మద్య రాజీ కుదిర్చి వివాదాన్ని సాగదీయకుండా చేసినట్లు తెల్సింది. అధికారుల ప్రమేయం కారణంగానే భూములు ఆక్రమణ, చెట్లు నరికినట్లు ఆక్రమణదారు రెవెన్యూ సిబ్బందికి చెప్పడం విశేషం. ఈ వ్యవహారంలో పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. కడివేడు రెవెన్యూలో జరగుతున్న అక్రమ వ్యవహారాలపై ఉన్నతాధికారులు విచారించి తగు చర్యలు తీసుకోవడమే కాకుండా విలువైన ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రూరల్ అభివృద్ధిలో వెనక్కి తగ్గేదేలేదు - ఎంపీ ఆదాల



నియోజకవర్గంలోని 32 వ డివిజన్ పరిధిలోని ఎన్సీసీ కాలనీలో మంగళవారం పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. స్థానిక కార్పొరేటర్ తాళ్లూరు అవినాష్ ఆధ్వర్యంలో ఎన్సీసీ కాలనీలో రూ.1.60 కోట్లతో నిర్మించనున్న రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలకు ఎంపీ ఆదాల కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మనకు, మన కుటుంబాలకు మంచి చేస్తున్న వ్యక్తులకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం, సహచర ఎంపీల సహకారంతో రూ.100 కోట్ల నెల్లూరు రైల్వే స్టేషన్ ఆధునికరణ అభివృద్ధి పనులు నేడు శరవేగంతో జరుగుతున్నాయని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. 32వ డివిజన్ ఎన్సిసి కాలనీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు విచ్చేసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి స్థానిక ప్రజలు అపూర్వ ఘన స్వాగతాన్ని అందించారు.

దారి పొడవునా పూల వర్షంతో పాటు, మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులు ఇచ్చి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. జిందాబాద్ ఆదాల ప్రభాకర్ రెడ్డి నాయకత్వం, జై జగన్, జైజై ఆదాలనినాదాలతో ఎన్సిసి కాలనీ మార్మోగింది. నెల్లూరు రూరల్లో డ్రైన్స్, రోడ్లు, పార్కులను 6 నెలల్లోనే అభివృద్ధి చేశామని ఎంపీ ఆదాల చెప్పారు.

జిల్లాలో పోటీ చేస్తున్న వైఎస్ఆర్ సీపీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని, నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేయుచున్న తనకు ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నగరం మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, బెజవాడ మేఘనాథ్ సింగ్, సయ్యద్ మొబినా, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సీహెచ్ హరిబాబు యాదవ్ పాలకీర్తి రవికుమార్ తదితరులతోపాటు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండవ రోజు సంతకాలు సేకరణ...

### ఎంపీడీవో గోపి..

### వైసిపి సీనియర్ నాయకులు కే.రఘునాథ్ రెడ్డి..



సంగం.మేజర్ న్యూస్.సంగం తహసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంపీడీవో గోపి జన్ భాగిదారి కార్యక్రమంలో భాగంగా రెండో రోజు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది,దళిత నాయకులు ,పలువురు స్థానికులు పాల్గొని సంతకాలు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనవరి 19వ తేదీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా వ్యాస రచన పోటీలు,ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు రఘునాథరెడ్డి, ఏపీఎం విజయ లక్ష్మి,దళిత నాయకుల కృష్ణ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రివర్యులు పొంగూరు నారాయణ ని కలిసిన : జనసైనికులు



నెల్లూరు మేజర్ న్యూస్ మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ సిటీ ఇంచార్జ్ శ్రీ పొంగూరు నారాయణ ని మర్యాద పూర్వకంగా జనసేన పార్టీ గునుకుల ప్రధాన కార్యదర్శి గురుకుల కిషోర్ తో కలిసిన కాపు సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షుడు బెల్లపు సుధా మాదవ్ మరియు కమిటీ సభ్యులు కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ హరిరామ జోగయ్య సూచనలతో మిగిలిన కులాలని కలుపుకొని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఎవరు అభ్యర్థులుగా ప్రకటించినా వారిని గెలిపించుకునే విదంగా పనిచేస్తామని తెలిపారు రానున్న రోజుల్లో కాపు సంక్షేమ శాఖ జిల్లా స్థాయి సమావేశమునకు హాజరు కావలసిందిగా త్వరలో వారి డేట్ ను సమీకరించి తేదీ ప్రకటిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్ తో కాపు సంక్షేమ సేన జిల్లా అధ్యక్షులు సుధామాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కొణిదల సందీప్, కె ఎస్ ఎస్ నాయకులు సాయి, కోవూరు కే ఎస్ ఎస్ ప్రెసిడెంట్ భక్తవత్సలం, సర్వేపల్లి శరత్,నూతన కావలి కార్యవర్గం, సుధీర్ తదితరులు పాల్గొన్నారు

### కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల ఆందోళన

గూడూరు రూరల్, మేజర్‌న్యూస్ గూడూరులో మున్సిపల్ పారిశుధ్య కార్మికుల నిర్వహిక సమ్మె మంగళవారానికి 15 రోజులకు చేరుకుంది. సమాన పనికి సమాన వేతనం అందరినీ పర్మినెంట్ చేయాలని, అందరికీ పనిముట్లు ఇవ్వాలన్న డిమాండ్ల తో కూడిన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి. గోపీనాథ్, రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, సిఐటియు పట్టణ అధ్యక్షులు బి.వి రమణయ్య, కార్యదర్శి యస్. సురేష్, మున్సిపల్ సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి రమేష్ ధారా కోటేశ్వరరావు,శ్రామిక మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి. ప్రభావతి, ఎం సంపూర్ణమ్మ, కమిటీ మెంబర్లు మురళి, డి పెంచల ప్రసాద్, శాంతి వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కార్మికుల సమ్మె ఉధృతం



గూడూరు, మేజర్‌న్యూస్ గూడూరులో అంగన్వాడి కార్యకర్తలు చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు మంగళరానికి 29వ రోజుకు చేరుకున్నాయి. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ రోజు జైలు భరో కార్యక్రమాన్ని టవర్ క్లాక్ సెంటర్ లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులకు కార్యకర్తలకు మధ్య కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొంది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, అంగన్వాడి అధ్యక్షురాలు ఏ ఇంద్రావతి కార్యదర్శి బిఎస్ ప్రభావతి, పెంచలమ్మ, లక్ష్మి, మణికుమారి, మున్సిపల్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి గోపీనాథ్, అధ్యక్ష కార్యదర్శులు బి రమేష్ ధారా కోటేశ్వరరావు, పట్టణ సిఐటియు అధ్యక్షులు బివి రమణయ్య కార్యదర్శి ఎస్ సురేష్ ఏ ప్రసాద్ పామంజి మణి గుర్రం రమణయ్య ఆర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



పొదలకూరు మేజర్ న్యూస్.. పట్టణంలోని అమరావతి పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.పాఠశాల ఆవరణంలో భోగి మంటలు వేసి, విద్యార్థులకి భోగిపళుపోసి ఉపాధ్యాయులు దీవించారు.ఈ సందర్భంగా కరెస్పాండంట్ కె.సురేష్ మాట్లాడుతూ సంక్రాంతి అంటేనే మన పల్లెటూర్లు గుర్తుకి వస్తాయని, పిల్లలు,పెద్దలు చుట్టాల రాకతో సందడి వాతావరణం నెలకొంటుందన్నారు.సంక్రాంతి కి ప్రతి ఇంట్లో పిండి వంటలు చేసి తమ ఆత్మీయులకి పంచుతారని తెలిపారు.ఎక్కువగా గ్రామాలల్లో కోలాటాలు,గొబ్బియలు,హరిదాసు గీతాలు, గంగిరెద్దులు లాంటి జానపద కళారూపాలు కనిపిస్తాయన్నారు.విద్యార్థుల వేషదారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఉపాధ్యాయులు భోగి,సంక్రాంతి,కనుమ పండుగల విశిష్టతలను విద్యార్థులకి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్లాం ఉన్నత పాఠశాలలో వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు.



కనువిందు చేసిన రంగవల్లులు.అలరించిన సంబురాలు.

చిట్టమూరు మేజర్ న్యూస్ చిట్టమూరు మండలం మల్లాం ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబురాలను అత్యంత వైభవంగా నిర్వహించారు.పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు తీర్చిదిద్దిన రంగవల్లులు కనువిందు చేశాయి. సంప్రదాయ వస్త్రాలతో విద్యార్థుల నృత్యాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. పలు వేషధారణలతో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సృజనాత్మకత ఉట్టిపడేలా విద్యార్థులు తీర్చిదిద్దిన రంగవల్లులతో పాఠశాల ప్రాంగణం సర్వాంగ సుందరంగా,సప్తవర్ణ శోభితంగా తయారైంది.సోమవారం స్థానిక ప్రధానోపాధ్యాయులు టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి పండుగ విశిష్టత,సంస్కృతీ, సంప్రదాయాలను వివరించి, చిన్నారులకు భోగి పండ్లు పోసి, మంటలు వేసి నృత్యాలు చేశారు.అనంతరం విద్యార్థులచే పతంగులు ఎగురవేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు.జూనియర్లకు నిర్వహించిన రంగవల్లుల పోటీలలో మొదటి స్థానాన్ని చరిత,ద్వితీయ స్థానాన్ని లావణ్య కైవసం చేసుకోగా, సీనియర్స్ విభాగంలో స్పందన,లలిత,తేజస్విని ప్రథమ బహుమతి,నందిని రెండో బహుమతి చేజిక్కించుకున్నారు.ఆయా పోటీల్లో గెలుపొందిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వేణుగోపాల్,సుధాకర్,సుభాషిణి,నాగమణి,చిట్టి,శంషుద్దీన్, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

### ఎన్. ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం



పొదలకూరు మేజర్ న్యూస్ .. పొదలకూరు మేజర్ పంచాయతీ పరిధిలోని లింగంపల్లి హరిజనవాడలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకము ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి పొదలకూరుకి చెందిన ప్రముఖ దంత వైద్య నిపుణులు డాక్టర్ ఎం. మహేష్ పాల్గొని దంత సమస్యలతో బాధపడుతున్న వారిని పరీక్షించి ,ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం దంత సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కే లక్ష్మీనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్డి. నాహిద్ ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

### ఆల్తుర్తి చెరువుకు వంతెన నిర్మించండి

పొదలకూరు మేజర్ న్యూస్. మండలంలోని అలూర్తి గ్రామ పొలిమేర్లలోని చెరువు కాలువకు వంతెన నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఇక్కడ దశాబ్దాల క్రితం నిర్మించిన వంతెన దెబ్బతిని శిథిలావస్థకు చేరుకొంది. ఈ చెరువు కింద 180 ఎకరాల ఆయకట్టు భూములున్నాయి. వర్షాధారంగా పండే చెరువుకు నీరు చేరాలంటే ఈ కాలువ ద్వారానే రావాల్సి ఉంది. గతంలో గ్రామస్థులు కాలువ దాటి వెళ్లేవారు. అప్పటి జిల్లా మంత్రి ఏసీ సుబ్బారెడ్డి హయాంలో నిర్మించిన ఈ చెరువుకు తదనంతరం వంతెన నిర్మించారు. ఈ రహదారి వెంట ఆరు గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ముఖ్యంగా ఆల్తుర్తి, పొడమేకల కండ్రిక, నావూరుపల్లి, నావూరు, చెన్నారెడ్డిపల్లి, భోగసముద్రం గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన పొదలకూరుకు రావాలంటే ఈ రహదారి వెంటే రావాల్సి ఉంటుంది. రెండేళ్ల క్రితం ప్రజల విజ్ఞప్తి మేరకు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఇందుకోసం డైవర్షన్ కూడా ఏర్పాటు చేశారు. అయితే కాంట్రాక్టర్ అలసత్వంతో నిధులు వెనక్కి మళ్లడంతో పరిస్థితి మొదటికొచ్చింది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే వంతెన పునఃనిర్మించాలని పై గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నడి వీధి పోలేరమ్మ జాతరకు హాజరైన ఆర్డీఓ, ఎంఆర్ఓ.



**కావలి మేజన్ న్యూస్:**కావలి కావాలి పట్టణంలో స్థానిక పాత ఊర్లో గత రెండు రోజుల నుంచి జరుగుతున్న నడివీధి పోలేరమ్మ జాతర లు ఘనంగా పాత ఊరు పెద్దలు నిర్వహిస్తున్నారు. ఈ నడివీధి పోలేరమ్మ జాతరకు మొదటి రోజు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హాజరై స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం పూజలు నిర్వహించారు. బుధవారం రోజున నడివీధి పోలేరమ్మ జాతరకు కావలి ఆర్డిఓ సీనా నాయక్ మరియు తాసిల్దార్ మాధవరెడ్డి నడివీధి పోలేరమ్మ జాతరకు హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు వారు వారికి స్వాగతం పలికి సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈతముక్కల బాలమురళి,చందు ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.ద

## గంగమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

## డాక్టర్ చిల్లూరు దంపతుల ఆధ్వర్యం





**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**ఆత్మకూరులోని చెరువు వద్ద పురాతన ప్రాధాన్యత కలిగిన గంగమ్మ విగ్రహానికి నూతన ఆలయం నిర్మించేలా పనులకు స్థానిక మున్సిపల్ జె సి ఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య -మంజూషా దంపతులు ప్రారంభించారు.తిరుమల తిరుపతి దేవస్థానము ఆధ్వర్యంలోని శ్రీవాణి ట్రస్ట్ ద్వారాఆత్మకూరు శాసనసభ్యులు శ్రీ మేకపాటి విక్రమ్ రెడ్డి సహకారంతోగంగమ్మ తల్లి ఆలయ ధర్మకర్త,మాజీ జెడ్పీటీసీ సభ్యులు,వైసిపి నాయకులు,ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణులు,డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, శ్రీమతి మంజూష దంపతుల చేతుల మీదుగా పనులు ప్రారంభించారు.ఆత్మకూరు మున్సిపాలిటీ 20వ వార్డులో చెరువు దగ్గర గంగమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా శంఖుస్థాపన(భూమి పూజ) కార్యక్రమం నిర్వహించగా ఆలయ చైర్మన్ పులి రమేష్, శ్రీమతి రమాదేవి దంపతులు ఆలయ నిర్మాణ కర్తలుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోపారం వెంకట రమణమ్మ , పట్టణవైసిపీ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి , యువ నాయకులునోటి వినయ్ కుమార్ రెడ్డి , 20వ వార్డు కౌన్సిలర్ సూరా భాస్కర్ రెడ్డి, 1వ వార్డు కౌన్సిలర్ మొలబంటి రాజశేఖర్, 19వ వార్డు నాయకుడు కొండా వెంకటేశ్వర్లు, గంగాధర్ రెడ్డి, చిల్లూరు వెంకటేశ్వర్లు, గుర్రం నాగేశ్వరరావు, రోశయ్య, సుబ్బయ్య, నాగయ్య, రాఘవేంద్ర, కప్పల పెంచలయ్య, ప్రసాద్, నాగేశ్వరరావు, పూసల వెంకట రమణయ్య, ప్రకాష్, బంక వెంకటేశ్వర్లు, అంజయ్య, దొరబాబు, చిన్నయ్య, చెంచయ్య, కొండయ్య, రామరాజు, గురుస్వామి, దేవరాల చిన్నయ్య మరియు శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, పరిసర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు

# వి ఎస్ యు ఎన్ ఎస్ ఎస్ కు నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు...



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ఏటా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన రాష్ట్రస్థాయి ఎన్ ఎస్ ఎస్ అవార్డ్స్ కు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నుంచి నలుగురిని ఎంపిక చేశారు. రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ పి.అశోక్ రెడ్డి గారు వెలగపూడి లోని సచివాలయంలో ఉత్తమ సమన్వయకర్త కేటగిరి లో ఒకరిని, ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కేటగిరి లో ఆరుగురిని ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కేటగిరి కింద 9 మంది పేర్లను ప్రకటచించారు. మొత్తం 16 మంది పేర్లు ప్రకటించగా అందులో 4 అవార్డ్స్ వి ఎస్ యు ఎన్ ఎస్ ఎస్ కు వచ్చాయి. ఉత్తమ సమన్వయకర్తగా డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం ను ఉత్తమ ప్రోగ్రాం ఆఫీసర్ కేటగిరిలో కావలిలోని శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న పేరురి వెంకట సాయి తేజను ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కేటగిరిలో గూడూరు లోని ఎస్ కే ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో థర్డ్ ఇయర్ డిగ్రీ చదువుతున్న పల్లపు ప్రియా అలాగే వి ఎస్ యు కళాశాలలో బయోటెక్నాలజీ విభాగంలో ఎంఎస్సీ చదువుతున్న ఎం.పృధ్వి రాజు ఎంపిక చేశారు.ఎంపిక అయిన వారిని ఉపకులతి ఆచార్య జి.యం. సుందరవల్లి గారు ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్ లో రాష్ట్రపతి అవార్డ్స్ కూడా రావాలని అబిసంసించారు.దేశ స్థాయిలో జరిగే అనేక క్యాంపు లకు తమ వాలంటీర్లకు అవకాశం కల్పిస్తున్న దుకు శ్రీ యం రామకృష్ణ గారికి, డా. పి అశోక్ రెడ్డి గారికి యూత్ ఆఫీసర్ అర్ సైద నాయక్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. జిస్ట్రార్ ఆచార్య పి. రామచంద్ర రెడ్డి గారు, ప్రిన్సిపాల్ ఆచార్య జి. విజయ ఆనంద కుమార్ గారు మరియు ఇతర అధ్యాపకులు అభినందించారు.

## కనక దుర్గమ్మ గుడికి మోకాలి నడకన మొక్కు రాష్టానికి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సీఎంగా కిలివేటి సంజీవయ్య ఎమ్మెల్యేగా గెలిపించు తల్లి రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ పాలురూ దశరథ రామి రెడ్డి



**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** గౌరవనీయులైన మన ప్రియతమ నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో మళ్లీ సీఎం కావాలి అని , అలాగే సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య మళ్ళీ ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీ తో 2024లో గెలవాలి స్టేట్ రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ పాలురు దశరథ రామి రెడ్డి మంగళవారం నాడు విజయవాడ లో కనక దుర్గమ్మ గుడికి మెట్ల మార్గం లో మోకాళ్ళ మీద వెళ్లి అమ్మ వారి ఆశీస్సులు జగనన్నకు సంజీవ్ అన్న కి కలగాలి అని ఆయన గెలిస్తే మళ్లీ ఇలాగే వస్తాను అని మొక్కు కోవడం జరిగింది , జై జగన్ అన్నా , జై సంజీవ్ అన్న , జై వైఎస్ఆర్ పార్టీ , జోహార్ వైఎస్ఆర్, జోహార్ మేకపాటి గౌతమ్ రెడ్డి. అని అమ్మవారి ముందర నినాదాలతో ఆయన విలపించారు

# సామాజిక న్యాయ శిల్పం " డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం స్మృతి వనం ఆవిష్కరణకు తరలిరండి -ఎమ్మెల్యే కిలివేటి





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్**ఈ నెల 19 వ తేదీ న విజయవాడ లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా "సామాజిక న్యాయ శిల్పం " డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం మరియు స్మృతి వనం ఆవిష్కరిస్తున్న సందర్భంగా... ఈ మహోన్నత కార్యక్రమం లో ప్రతి అంబేద్కర్ వాది పాల్గొనాలని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య పిలుపునిచ్చారు.అనంతరం స్థానిక నాయకులతో కలిసి ఆయన నివాసంలో అంబేద్కర్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి , మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక , మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి జే సి ఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్ , మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి నాయకులు బైన మల్లికార్జున్ రెడ్డి. పేట చంద్రారెడ్డి. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు కటకం జయరామయ్య. కౌన్సిలర్లు ధారా రవి, పాలేటి నాగార్జున, రాయిపు సరిత, షేక్ షబ్బీర్,తదితరులు పాల్గొన్నారు...

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు ఉచిత మెడికల్ క్యాంపు.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఎమ్మెస్సార్ స్పాస్టిక్ సెంటర్ నందు స్పాస్టిక్ పిల్లలకు మంగళవారం నాడు ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించడమైనది. ఈ క్యాంపు నందు న్యూరాలజీ %డ% న్యూరోకేర్ సెంటర్, డాక్టర్ డి. యామిని యండి ( జనరల్) , షుమారు 60 మంది పిల్లలకి ఫిట్స్ (ఏపీ లాప్సి), సీజర్స్, స్పాస్టిసిటీ హైపర్ యాక్టివ్ వారికి ఉచితంగా ఓ పి నిర్వహించి మెడిసిన్ సిఫార్సు చేసి వారి తల్లిదండ్రులకు, సంబంధిత ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం స్పాస్టిక్స్ సెంటర్ అడ్వైసర్ , మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్, కన్వీనర్ , మేనేజింగ్ కమిటీ సభ్యులు యం.వి. సుబ్బారెడ్డి పాల్గొని డాక్టర్ బి యామిని ని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి రాజేంద్ర ప్రసాద్ మేనేజింగ్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రెడ్ క్రాస్ స్పాస్టిక్ సెంటర్ పిల్లలకు వారి ఆరోగ్యరీత్యా చైర్మన్ సూచనల మేరకు మెడికల్ క్యాంప్ ని నిర్వహించామని ముమ్ముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ స్పాస్టిక్ సెంటర్ కో కన్వీనర్ బలరామయ్య నాయుడు, ప్రిన్సిపల్ గురునాధ రావు, ఏ.ఓ చంద్ర శేఖర్ రావు, కో ఆర్డినేటర్ జి.వి. రవి కుమార్, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మకూరులో "జన్ భాగీదరి" సమావేశం -సంతకాల సేకరణ







**ఆత్మకూరుమేజర్ న్యూస్ :** మంగళవారం రోజున ఆత్మకూరు పురపాలక సంఘం యం.జి.ఆర్ సమావేశ మందిరం లో మంగళవారం రెవెన్యూ డివిజనల్ అధికారిణి కె. మధులత అధ్యక్షతన జన్ భాగ్ధరీ సమావేశం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమం నందు ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ కు.గోపారం వెంకట రమణమ్మ , ఆత్మకూరు యం.పి.పి శ్రీ.కెతా వేణు గోపాల్ రెడ్డి , కమిషనర్ బి.నాగేశ్వర రావు , యం.పి.డి.ఓ ఐజాక్ ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పలు సంఘాల నాయకులు అతిధులుగా పాల్గొని డా.బి.ఆర్ అంబేద్కర్ ఔన్నత్యం గురించి ఉపన్యాసాలు మరియు పాటలు పాడడం జరిగినది. కార్యక్రమంలో అతిధులుగా కొండా వెంకటేశ్వర్లు,పి.మురళి జిల్లా కన్వీనర్ , డా.ప్రసాద్ - టీచర్, ఆర్.పెంచలయ్య - రిటైర్డ్ హెచ్.యం, ఆర్.వెంకటేశ్వర్లు - బి.టి.ఏ రాష్ట్ర ప్రెసిడెంట్, వాగాల శ్రీహరి, యన్.జి.ఓ, యస్.పెంచల నరసయ్య,యన్.జి.ఓ, రవీంద్ర అంబేద్కర్ , వై పెంచలయ్య పాల్గొని అంబేద్కర్ గ గొప్పతనం గురించి వివరించారు. ఆత్మకూరు మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ నేటినుండి

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరులో మండల స్థాయి ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్స్ బుధవారం నుండి ప్రారంభమవుతాయని ఎంపిడివో పి. ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. బుధవారంనుండి క్రికెట్ పోటీలు మొదలవుతాయన్నారు.ఉదయం 9.00 గంటల నుంచి వివిధ గ్రామాల నుండి క్రీడా కారులు పాల్గొంటారని, మున్సిపాలిటీ పరిధి నుంచి కూడా క్రీడా కారులు పాల్గొంటారని, ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్లో భాగంగా ఈనెల 10 ,11, 12 తేదీలలో ఆత్మకూ గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్ మరియు ఎస్ ఆర్ జె డిగ్రీ కళాశాల గ్రౌండ్లో మొత్తం 29 టీములు పోటీ పడనున్నాయన్నారు. కాబట్టి అందరూ పాల్గొని క్రికెట్ పోటీలను విజయవంతం చేయవలసినదిగా కోరారు.. అలాగే 11,12 తేదీ లలో %ా=జీ% డిగ్రీ కళాశాల నందు షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు కూడా నిర్వహించ బడుతాయన్నారు .మండల స్థాయిలో విజేతగా నిలిచిన జట్లను నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, క్రీడాకారులు అందరు కూడా ఉత్సాహంగా పోటీలలో పాల్గొనవలసినదిగా ఎంపిడివో ఐజాక్ ప్రవీణ్ కోరారు.

# ప్రగతి స్కూల్లో కోలాహలంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు








**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** ఆత్మకూరులోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో మంగళవారం అత్యంత కోలాహలంగా,ఘనంగా నిర్వహించారు.కరస్పాండెంట్ ఎస్ రామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించడం, భోగి మంటలు వేయడం, రంగవల్లులు తీర్చి గొబ్బెమ్మలు పెట్టడం, హరిదాసుల వేషధారణలు తదితరాలతో సంబరాలు జరుపుకున్నారు. ప్రాచిన తెలుగు సాంప్రదాయాలు గుర్తు చేసేలా ఈ సంబరాలు నిర్వహించారు.భోగి, సంక్రాంతి మరియు కనుమ పండగల విశిష్టత గురించి వాటి ప్రాధాన్యత గురించి కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి విద్యార్థులకు వివరించారు.తరువాత చిన్న పిల్లలను భోగి పండ్లతో దీవించారు. పిల్లలు సంప్రదాయ దుస్తులతో వచ్చి సంక్రాంతి పండుగ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిగా అందరినీ విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమం లో స్కూల్ డైరెక్టర్ అమరావతి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో కొనసాగుతున్న అంగన్వాడీల సమ్మె



## -ఎస్మా చట్ట ప్రయోగం

## -షోకాజ్ నోటీసుల జారీకి విఫల యత్నం

**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అంగన్వాడీల నిరవదిక సమ్మె ఆత్మకూరులో కూడా కొనసాగుతోంది. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవదిక సమ్మె చేపట్టగా మంగళవారానికి 29వ రోజుకు చేరుకొని కొనసాగుతోంది. వారు స్థానిక ఐ సి డి ఎస్ కార్యాలయం ఎదుట ప్రతి రోజూ నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు సీ ఐ టి యు అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమ్మెకు వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు మద్దతుతెలిపాయి. సీ పి ఎం, తెలుగుదేశం, జనసేన, బీజెపి, కాంగ్రెస్ పార్టీలు మద్దతు తెలిపాయి. కనీస వేతనాలు చెల్లించాలని, గ్రాట్యుటీ, పెన్షన్ బెనిఫిట్ తదితర న్యాయమైన డిమాండ్లతో వారు సమ్మె చేస్తున్నారు. కాగా ప్రభుత్వం వేతనాలు పెంచకుండా వారి ఉద్యమాన్ని అణగ దొక్కెందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టించి సచివాలయ సిబ్బంది ద్వారా నిర్వహించేందుకు యత్నించారు. ఈ నెల 5వ తేదీ లోగా సమ్మె విరమించి విధుల్లో చేరకుంటే చర్యలు తీసుకుంటామని బెదిరించారు. అయినా అంగన్వాడీలు తగ్గకుండా న్యాయమైన వేతనాల పెంపుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా వారిపై ఎస్మా చట్టం ప్రయోగించారు. మంగళవారం సంబంధిత అధికారుల ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు షో కాజ్ నోటీసులు జారీ చేసేందుకు ప్రయత్నించగా వారంతా తిరస్కరించడంతో అధికారులు అంగన్వాడీ కేంద్రాల గోడలు, తలుపులకు అంటించే యత్నంలో ఉన్నారని తెలుస్తోంది.

ఆత్మకూరులో మంగళవారం నాటి నిరసన కార్యక్రమంలో సీపి ఎం, సి ఐ టి యు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, ఆత్మకూరు, ఏ ఎస్ పేట, సంగం, చేజర్ల మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి మరో సేవా కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు ప్రాంతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిత్య అన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచి పరమేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ 2024 సంవత్సరం క్యాలెండర్ ను తనకు ఎంతో ఇష్టమైన తెలుగు భారతి సేవాసమితి పెద్దల సమక్షంలో మంగళవారం ఆవిష్కరించారు. ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో పరమేశ్వర రెడ్డి తమ ట్రస్ట్ ద్వారా రోజుకు ఆరేడు వందలమందికి రుచికరమైన భోజనం సమాకురుస్తూ నిత్యాన్నదాన కార్యక్రమం, మున్సిపల్ పరిధిలో మృతి చెందినవారి కుటుంబాలకు 10వేల రూపాయలు సాయమందిస్తున్న విషయం తెల్సిందే. కాగా ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా నూతన కాలెండరు రూపొందించి ఆవిష్కరించారు.ఆత్మకూరు ప్రాంతంలోని ప్రతి ఇంటికి క్యాలెండరు చేర్చేందుకు గొప్ప సంకల్పంతో నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ క్యాలెండర్లను సిద్ధం చేశారు. ఇందులో ప్రత్యేకంగా హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మతాలకు సంబంధించి ప్రత్యేక క్యాలెండర్లను విడిగా ముద్రించారు. పట్టణ ప్రజలకు పంపిణీ చేసేందుకు ముద్రించిన ఈ క్యాలెండర్లలో వారి వారి మతాలకు సంబంధించిన దైవ చిత్రములు, విశిష్టతగల ప్రార్ధన స్థలాలు ముద్రించి ఉన్నారు. శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ క్యాలెండర్లను తమ చేత ఆవిష్కరింప చేసినందుకు తెలుగు భారతి సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తెలుగు భారతి సేవాసమితి పెద్దలు నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి సేవా గుణాన్ని కొనియాడారు. కార్యక్రమంలో తెలుగు భారతి సేవా సమితి సభ్యులు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# రెండు చెరువులలో చేప పిల్లలను వదిలిన మత్స్యశాఖ అధికారులు.



**చిట్టమూరు మేజర్ న్యూస్** పిఎంఎంఎస్వై పథకం ద్వారా చేపల పెంపకం కోసం మత్స్యశాఖ అధికారులు మంగళవారం చిట్టమూరు మండలంలోని రెండు చెరువుల్లో చేప పిల్లలను వదిలారు.మత్స్యశాఖ ఏడి రాజేష్,ఇన్స్పెక్టర్ రఘుబాబుల ఆధ్వర్యంలో సిబ్బంది చిట్టమూరు,మల్లాం చెరువులలో 2లక్షల పైగా చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు.చేపల పెంపకం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆయా గ్రామాలలోని చెరువులలో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు,మత్స్యశాఖ సొసైటీ సభ్యులు, సిబ్బంది పుష్పరాజు,వెంకట రమణ,రవి పలువురు పాల్గొన్నారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వరప్రసాద్



**కోట, మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట పట్టణంలో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వరప్రసాదరావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాదరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాబార్డ్ నిధులతో సుమారు 2 కోట్ల రూపాయలతో నూతన సామాజిక ఆరోగ్య భవనాన్ని నిర్మించడం జరిగిందనీ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం వైద్య రంగానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ 30 పడకల ఆసుపత్రిని ప్రారంభించడంతో ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెరిగింది అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. గైనకాలజిస్ట్ ,డెంటల్, ఫిజియోథెరపీ, డయాగ్నస్టిక్స్ , అందుబాటులో ఉన్న అన్ని వైద్య సేవలను పేదలు ఉపయోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ సంపత్ కుమార్ రెడ్డి జెసిఎస్ కన్వీనర్ మొభీన్ భాష, సర్పంచ్ఇండ్లవెంకటరమణమ్మ ,చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి ,వైసీపీ సీనియర్ నాయకులు గురుస్వామి , చిట్టెడు సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ఉలవకాయల ప్రసాద్ ,వైసీపీ నాయకులు హరిచంద్ర రెడ్డి ,మాజీ జడ్పిటిసి ప్రసాద్ గౌడ్,ఎంపీడీవో భవాని , నరమాల రమణయ్య ,తాసిల్దార్ పద్మావతి డాక్టర్ రూప, డాక్టర్ సుధాకర్ గౌడ్ ,డాక్టర్ చంద్రశేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గంజాయి పట్టివేత - నలుగురు విక్రేతల అరెస్ట్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట సెబ్ అధికారులు మంగళవారం తెల్లవారుజామున నలుగురు వ్యక్తులను ఆర్టీసీ బస్టాండ్ వద్ద అనుమానాస్పద స్థితిలో అదుపులోకి తీసుకొని వారిని అరెస్టు చేసి రూ,3లక్షల15 వేల రూపాయలు విలువైన 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారనీ గూడూరు సెబ్ డిఎస్పి జె రమేష్ తెలియజేశారు. మంగళవారం నాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయుడుపేట సెబ్ సీఐ ఆర్.యు.వి.ఎస్. ప్రసాద్ తెలిపిన వివరముల మేరకు నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా 21 కేజీల గంజాయిని రెండు గ్రాములలో స్వాధీనం చేసుకున్నారు. ఈ నలుగురు వ్యక్తులు విశాఖపట్నంలోని గుర్తు తెలియని వ్యక్తుల నుంచి కిలో గంజాయి ఆరువేల రూపాయల చొప్పున కొనుగోలు చేసి బెంగళూరులోని ఆస్థాష్ ఎంటర్ప్రైజెస్ అనే కంపెనీకి బిలో 15000 చొప్పున విక్రయించేవారు. బెంగుళూరు ప్రాంతానికి చెందిన ఏ. సోను కుమార్, పి. విక్రం మరియు కర్ణాటక రాష్ట్రంలోని కొడుగు ప్రాంతానికి చెందిన నాగన్న గౌడ్ పాటిల్ మరియు బీహార్ కు చెందిన రాధే శ్యామ్ కేసరి అను వ్యక్తులు గ్రూపుగా ఏర్పడి గంజాయి వ్యాపారం నిర్వహించేవారు. ఈ నలుగురిపై కేసు నమోదు చేసిన స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ దాడులలో నాయుడుపేట యస్.ఈ.బి. సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ యు వి ఎస్ ప్రసాద్ తో పాటు హెడ్ కానిస్టేబుల్ సుకుమార్, కానిస్టేబుళ్లు డి. వెంకటేశ్వర్లు, రమణయ్య, పి. వెంకటేశ్వర్లు, సుబ్బయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

# సర్వేపల్లి లో విజయం సాధిస్తాం.

## జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి.



**ముత్తుకూరు, జనవరి 9 (మేజర్ న్యూస్)** ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సర్వేపల్లి లో తెలుగుదేశం , జనసేన ఉమ్మడి అభ్యర్థి నూటికి నూరు శాతం విజయం సాధిస్తారని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త బొబ్బేపల్లి సురేష్ బాబు జోస్యం చెప్పారు. మంగళవారం ముత్తుకూరు మండల కేంద్రంలో ఆ పార్టీ జనసైనికులు విజయ యాత్ర చేపట్టారు. మూడో రోజు జరిగిన ఈ కార్యక్రమానికి వీర మహిళలు, జనసైనికులు హాజరయ్యారు. మండల పార్టీ అధ్యక్షులు గణపతితో పాటు వీర మహిళలు వాణి భవాని, విజయలక్ష్మి, జన సైనికుల రహీం ,అశోక్ మరి కొంతమంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్తుకూరు, కృష్ణపట్నం, పంటపాలెం గ్రామాల్లో విజయయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త బొబ్బేపల్లి స్థానికులతో మాట్లాడుతూ వెళ్లారు. ఎన్నికల్లో ఓట్లు కచ్చితంగా తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభివృద్ధికి వేయాలని కోరారు. అదే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఫల్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

## ప్రజా సంకల్పయాత్ర సంబరాలు.



**ముత్తుకూరు జనవరి 9 (మేజర్ న్యూస్)** మండల కేంద్రం వైయస్సార్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం ఆ పార్టీ నాయకత్వం ప్రజాసంకల్ప పాదయాత్ర సంబరాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ ప్రతిపక్షంలో ఉండగా ఈ యాత్ర నిర్వహించి విజయవంతం చేసుకుని అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సంబరాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో మండల ఎంపీపీ గండవరం సుగుణ ఈ కార్యక్రమం పై మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు నవీద్ భాష , గ్రామ సచివాలయం కన్వీనర్ రాజా, గృహ సారదలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ వైద్యశాలలో రేపు రక్తదాన శిబిరం నేడే

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయమహా శిల్పం కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా ఆత్మకూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల నందు బుధవారం ఉదయం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నామని హాస్పెటల్ సూపర్నెంట్ డాక్టర్ శేషారత్నం పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది ఆపదలో ప్రాణాలు కాపాడేందుకు రక్తం ఎంతో అవసరం అనే విషయాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఈ రక్తదాన శిబిరం లో పాల్గొని రక్తదానం చేయవలసిందిగా ప్రజలకు, వివిధ విభాగాలకు చెందిన ప్రతి ఒక్కరికి ఆమె విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా ఎల్ సి



**వింజమూరు మేజర్ న్యూస్** అంగన్వాడీ కార్యకర్తలు గత 28 రోజులు గా చేస్తున్న సమ్మెకు సోమవారం తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేసిన మరియు ఏపీటీఎఫ్ ప్రతినిధి ఎల్ సి రమణారెడ్డి మద్దతు ప్రకటించారు ఆయన వింజమూరు వచ్చిన సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు ఆయన వారికి సంఘీభావాన్ని ప్రకటిస్తూ వారి ఉద్దేశించి మాట్లాడారు ఇప్పటికి 28 రోజులుగా అక్కా చెల్లెలు వారి జీవితాలలో ఫణంగా పెట్టి రోడ్డుపై పడి ధర్నాలు చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు అంతే కాకుండా వారి హక్కులను కాలరాసే ఎస్ మార్చటానికి ఉపయోగించడం ఈ ప్రభుత్వానికి పతనమయ్యేందుకు నాంది అని పేర్కొన్నారు ఆడపడుచుల కన్నీరు తుడవాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి అక్కా చెల్లెళ్ల ను కన్నీళ్ళ పర్యంతం చేస్తున్నారన్నారు పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వేసినట్లుగా అంగన్వాడీ కార్యకర్తలపై ఎస్మా చట్టం ఉపయోగించడం దారుణమన్నారు వారికి ఆయన ధైర్యం చెబుతూ ఎస్మా చట్టం మీకు వర్తించదని మీ కార్యక్రమానికి ఎప్పుడూ ఉద్యోగ సంఘాలు ఎల్లవేళలా అండగా ఉంటాయని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి వారి న్యాయమైన కోర్కెలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఆ విధంగా చేయని యెడల ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులతో రాష్ట్రస్థాయి కార్యాచరణ రూపొందించి మరింత విజృంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆయనతోటి విశ్రాంత ఉద్యోగులు బీసీ సంఘ నాయకులు ఉన్నారు

## జన్ బాగి దారి కార్యక్రమంలో

## భాగంగా సంతకాల సేకరణ



**వింజమూరు మేజర్ న్యూస్** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం స్మృతి వనం ఏర్పాటలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో చేపట్టారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి సర్పంచి ఎన్ సుజనా సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి ఈవో శ్రీనివాసరెడ్డి ఇతర ప్రజాప్రతినిధుల తో సంతకాలు సేకరించారు ఈ సందర్భంగా గణపం బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయవాడలో 125 అడుగుల ఎత్తులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం స్మృతి వనం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు అందులో భాగంగా జన్ భాగీ దారి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అంబేద్కర్ సేవలను ఆయన మేధావితనాన్ని దేశానికి తెలియజేసే విధంగా మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్ రాయుడు సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

# వైసిపి పాలనకు చరమగీతం పాడాలి.



**రాస్తారోకో, జైలుభరో కార్యక్రమంలో సిఐటియు నేతలు.**

**నాయుడుపేట (మేజర్ న్యూస్):**సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాయుడుపేటలో అమరావతి సెంటర్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు అంగన్వాడీ కార్మికులు రాస్తారోకో నిర్వహించి జైల్ బరో కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ కార్మికులు అంగన్వాడి కార్మికులు అమరావతి సెంటర్లో మానవహారం నిర్వహించారు. అంగన్వాడి కార్మికులపై ఎస్మా ప్రయోగించడం అనాగరిక చర్యని వారు తెలిపారు. అంగన్వాడి కార్మికులకు కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించాలని, తెలిపారు మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. అంగన్వాడి కార్మికులు మున్సిపల్ కార్మికులు గత కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్న వైసిపి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. రాబోవు ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు కార్మికులు చరమ గీతం పాడి తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు. పోలీసులు ఆందోళనకారులని నిరసన విరమించాలని నచ్చ చెప్పినా వినకపోవడంతో పోలీసులు సిఐటియు నాయకుల్ని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అంతకుముందు పోలీసులకు సిఐటియు నాయకులకు వాగ్వాదం జరిగింది. అరెస్ట్ సమయంలో అమరావతి సెంటర్ వద్ద ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.

సిఐటియు నాయకులు చాపల వెంకటేశ్వర్లు, శివకవి ముకుంద, శ్యామలమ్మ, గోపాలయ్య లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం పోలీసులు సొంత పూచి కత్తు పై సిఐటియు నాయకులు ను విడుదల చేయడంతో కార్మికులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు చంద్రకళ, సిఐటియు కార్యకర్తలు వెంకటరత్నం, మధు, మేరీ, రత్న తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా జనసేన పార్టీ



**- టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించండి**

**- జనసేన జిల్లా అధ్యక్షుడు మనక్రాంత్ రెడ్డి.**

**నెల్లూరు మేజర్ న్యూస్:**పేదలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం నెల్లూరు నగరంలోని 54వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరపురం, జనార్దన్ రెడ్డి కాలనీ, తదితర ప్రాంతాల్లో జనం కోసం జనసేన , భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా అధ్యక్షుడు మనక్రాంత్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఎన్నికల్లో జనసేన , టీడీపీ ఉమ్మడి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంలో సామాన్యుడు బ్రతికే పరిస్థితి కనిపించడం లేదని ఆరోపించారు. అందరి సమస్యలు పరిష్కారం కావాలంటే ఒక్క ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యమని పేర్కొన్నారు. వెంకటేశ్వరపురంలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయిందని, మురుగు కాలువల నుంచి దుర్గంధం వెదజల్లుతుందని అన్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని విమర్శించారు. తొలుత ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, 54వ డివిజన్ టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ జహీర్ , జనసేన 54వ డివిజన్ ఇంచార్జ్ సుల్తాన్ భాష, నగర నాయకులు అజయ్ , శ్రీనివాస్ ముదిరాజ్, శ్రీధర్ , రేణుక, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయాన్ని కోరుకున్న మహానేత బి.ఆర్ అంబేద్కర్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**సమాజంలో సామాజిక న్యాయాన్ని ఆకాంక్షించిన నేతలలో అగ్రగన్యుడు, భారతీయుల గుండెల్లో భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ది చెరగని ముద్ర అని నాయుడుపేట ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి అన్నారు.మంగళవారం నాయుడుపేట మండలంలోని పుదూరు గ్రామ సచివాలయంలో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి మాట్లాడుతూ ఈనెల 19న విజయవాడ స్వరాజ్ మైదాన్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించున్న నేపథ్యంలో రాష్ట్రమంతా పండగ వాతావరణంలో అంబేద్కర్ స్ఫూర్తిని చాటేలా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు.అణగారిన జాతులవారు ఉద్యోగం,రాజకీయ రంగాల్లో రాణించేలా రాజ్యాంగంలో హక్కులు కల్పించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ అడుగుజాడల్లో పయనిస్తూ గ్రామ పరిపాలన సాకారం చేస్తూ సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు 50శాతం రిజర్వేషన్ అమలు చేసి నామినేటెడ్ పదవులు కల్పించి సీఎం సామాజిక సాధికారతకు పెద్దపీట వేశారన్నారు.

# పూలే అంబేడ్కర్ కలలు నెరవేర్చిన వ్యక్తి జగన్- ఎమ్మెల్యే వరప్రసాద్

**కోట,మేజర్ న్యూస్** పూలే, అంబేద్కర్ కలలను నెరవేర్చిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ పేర్కొన్నారు. కోట పట్టణంలోని నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కెంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో పటిష్టంగా రాజ్యాంగం అమలవుతున్న దేశంలో పేదవాడికి ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు పరిపాలన అందని ద్రాక్షగా మిగిలింది.. అలాంటి పరిపాలనను సచివాలయాల రూపంలో సమూలంగా ప్రక్షాళన చేసి పూలే ,అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. పేద పిల్లలు చదువుకునే ఇంగ్లీష్ మీడియం చదువులు మొదలుకొని, బడుల్లో , ఆస్పత్రుల్లో నాడు నేడు పనుల ద్వారా వాటిని బాగు చేసినందుకు, స్కూల్ పిల్లలకు ట్యాబులు అందించినందుకు అనేక సంస్కరణలకు నాంది పలికిన వ్యక్తి జగన్ అని అన్నారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతున్నాం అన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి ,జె సి ఎస్ కన్వీనర్ మోబిన్ భాష, మాజీ జడ్పిటిసి ఉప్పల ప్రసాద్ గౌడ్, వైసీపీ సీనియర్ నాయకులు గురుస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు ఉలవకాయల ప్రసాద్, వైసిపి నాయకులు హరిశ్చంద్రారెడ్డి, నరమాల్ల వెంకట రమణయ్య,సర్పంచ్ఎండ్లవెంకటరమణమ్మ ,ఎంపీడీవోభవాని, తహసిల్దార్ పద్మావతి , వైసీపీ నాయకులు,డాక్టర్ రూప, వైద్యాధికారులు,సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు

## నేడు మండలస్థాయి క్రీడా పోటీలు

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మొహన్ రెడ్డి గ్రామస్థాయి క్రీడాకారులను దేశంస్థాయిలో పంపించేవిధంగా ఆడుదాం ఆంద్రా కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంబేడు నందు మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనునట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయి ఆడుదాం ఆంద్రా క్రీడా పోటీలు నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 వరకు జరుగుతాయని వారు తెలిపారు. మండలంలోని 13 సచివాలయ పరిధిలోని గ్రామస్థాయిలో క్రీడలు ఆడి మండల స్థాయి కి ఎంపికైన ప్రతి ఒక్క క్రీడాకారులు తప్పక హాజరు కావాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఎంపిపి, జడ్పీటీసీ,ఎంపిపిలు అన్ని పంచాయతీల సర్పంచ్ లు ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ పాల్గొని కార్యక్రమం విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్చేసిన సేవలు మరువలేనివి.



**ఉదయగిరి మేజర్ న్యూస్.**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ దేశానికి చేసి న సేవలు మరువలేనివని వెంగళ రావునగర్ పంచాయితీ కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి, సచివాలయ కార్యదర్శి హీనాలు పేర్కొన్నారు. మంగళవారం సచివాలయంలో జన్భాగీదారి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు సంతకాలను సేకరించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల19న విజయవాడలో 125 అడుగుల ఎత్తుగల అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం జగన్మోహన్రెడ్డి ఆవిష్కరిస్తారన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో భాంగా అవగాహనా కార్యక్రమాలు చేసపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం. తిరుపతయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీటి నుండి వికసిత్

## భారతసం కల్పయాత్ర గ్రామసభలు

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని 17 గ్రామ పంచాయితీల పరిధిలో ఈనెల10వ తేదినుండి 19వ తేదివరకు వికసిత్భారత్ సంకల్పయాత్ర గ్రామసభలు జరుగతతాయని ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం గండిపాళెం, 11నవెంగళరావునగర్, తిరుమలాపురం, 12న అప్పసముద్రం, దాసరుపల్లి, 13న ఉదయగిరి, కొండాయపాలెం, 14నగన్నేపల్లి, నేలటూరు,16స ఆర్లపడియ, క్రిష్ణంపల్లి, 17న జి. చెరువుపల్లి, జి. చెర్లపల్లి, 18నబండగానిపల్లి, జి.అయ్యవారిపల్లె, 19నపుల్లాయపల్లె, శకునాలపల్లి పంచాయితీల్లో జరుగుతాయన్నారు.ద

# ఈవియంలపై అవగాహన కార్యక్రమం

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**రానున్న అసెంబ్లీ లోక్ సభ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును ఏ విధంగా వినియోగించుకోవాలో తెలిసేవిదంగా ఈవిఎం లపై అవగాహన కార్యక్రమంను మండలంలోని పెళ్లకూరు సచివాలయం పరిధిలో తహసీల్దార్ రామయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్లు తప్పకుండా ఈవియం ల ద్వారా ఓట్లు ఎలా వేయాలో తెలుసుకోవాలని వారు తెలిపారు. అదేవిదంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి వ్యక్తి కొత్తగా ఓటరు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయ్ గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ పాలన తో నెల్లూరు ప్రతిష్ట మసక బారింది.



**నెల్లూరు పెద్దరెడ్ల ఆత్మ గౌరవం**

**వైసీపీ నేతల వద్ద తాకట్టు లో ఉంది.**

**టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చూశాం.**

**నేడు జగన్ అసమర్థత చూస్తున్నాం. ఇరు ప్రభుత్వాల పనితీరు ను పోల్చిచూడాలని జిల్లా వాసులను కోరుతున్నాం.**

**రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీ అభ్యర్థుల్ని గెలిపించాలని జిల్లా వాసులకు విజ్ఞప్తి చేస్తున్నాం.**

**టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్..**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు జిల్లా టిడిపి కార్యాలయం నందు జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, తాళ్ళపాక అనురాధ, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పనబాక భూ లక్ష్మి, అబ్దుల్లా, దర్శి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీద రవిచంద్ర మాట్లాడుతూ..... తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దేశ రాజకీయ చరిత్రలోనే ఒక సంచలనం. పార్టీ స్థాపించి 9 నెలల్లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా నందమూరి తారకరామారావు చరిత్ర సృష్టించారు. జనవరి 9 న తొలిసారి ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి నేటికి 40 వసంతాలు పూర్తి కాగా, దేశంలో ఏ నాయకుడికి, ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కానంత ప్రజారంజక పాలనకు అన్న ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారు.అన్న నందమూరి తారకరామావు, అనంతరం చంద్రబాబునాయుడు నాయకత్వంలో 40 ఏళ్లకు పైగా తెలుగుదేశం పార్టీ ప్రస్థానం నభూతో నభవిష్యత్ అన్న చందాన సాగుతోంది. .రాష్ట్ర రాజకీయాల్లో వైసీపీ శకం ప్రారంభమయ్యాక రాజశేఖర్ రెడ్డి పై అభిమానంతో, జగన్ రెడ్డి పై సానుభూతితో రెండుసార్లు వైసీపీకే జిల్లా వాసులు అధికారం కట్టబెట్టారు. 2014 ఎన్నికలలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో టీడీపీకి మూడు స్థానాలే ఇచ్చినప్పటికీ అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు జిల్లా అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారు. రైతాంగానికి మేలు చేసేందుకు అహర్నిశలు శ్రమించారు. సోమశిల, తెలుగుగంగ, సంగం బ్యారేజ్, ఉత్తర దక్షిణ కాలువలు, కావలి కాలువ సహా అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేశారు. పెన్నా డెల్టాను ఆధునికీకరించారు. తమ పార్టీకి మెజారిటీ సీట్లు ఇవ్వలేదనే పక్షపాతం చూపకుండా నాడు మంత్రులు గా ఉన్న నారాయణ, సోమిరెడ్డి సహా జిల్లాలోని టీడీపీ నాయకులంతా జిల్లా ప్రజల కోసం పనిచేశారు. దేశ నలువైపులా వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించి, నెల్లూరు కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేసిన పారిశ్రామిక వేత్తలు, పెద్దరెడ్లను కీలు బొమ్మలు గా మార్చిన ఘనత జగన్ దే.తాము సృష్టించిన వ్యాపార సామ్రాజ్యం లో తామే పెద్ద పాలేరు పనికి కుదిరామా ! అన్న సందేహం లో నెల్లూరు జిల్లా పారిశ్రామిక వేత్తలు ఉన్నారు.సొంత రాజ్యానికి సామంత రాజులు గా మారిన దీన గాథ నెల్లూరు పెద్దారెడ్లది. తమ లాభసాటి వ్యాపారాలను,కాంట్రాక్టులను జగన్ కు స్వాధీన పరిచి చెప్పింది వింటూ, ఇచ్చింది తీసుకుంటున్నారు.నెల్లూరు పెద్దారెడ్డి పేరుతో వచ్చిన సినిమా డైలాగులు పేలడం చూశాం, వారికి ఉన్న ప్రాముఖ్యత అది. జగన్ పుణ్యాన నేడు నెల్లూరు పెద్దారెడ్లు అంటే పేలవంగా, చులకన గా చూస్తున్నారు.ఆత్మాభిమానం తాకట్టు పెట్టలేక, జగన్ ను ఎదురించి నిలువ లేక, వ్యాపారాల పట్ల మమకారం వీడలేక, లాభాలను వైసీపీ నేతలకు దోచి పెట్టలేక బడా పారిశ్రామిక వేత్తలు నలిగిపోతున్నారు.

జిల్లాలో జరుగుతున్న అక్రమ మైనింగ్, వైసీపీ నేతల ఖనిజ సంపద లూఠీ పై సోమిరెడ్డి తో పాటు టీడీపీ నేతలైన కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, ఆనం రామనారాయణరెడ్డి తదితరులు గళమెత్తారు. వైసీపీ నేతల కంటే హిజ్రాలే ధైర్యవంతులని జగన్ భావిస్తున్నట్లు ఉన్నారు.. జిల్లా కి ప్రాతినిధ్యం వహించిన మంత్రులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్, ఎంపీలైన ఆదాల ప్రభాకర్ రెడ్డి, గురుమూర్తి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బీద మస్తాన్ రావులు ఇన్నేళ్లలో నెల్లూరు జిల్లాకు ఏం చేశారో ప్రజలు ఆలోచించాలి. ఎమ్మెల్యే లు కోటంరెడ్డి, ఆనం, మేకపాటి లు తమను నమ్మి ఓట్లేసిన ప్రజలకు ఏమీ చేయలేకపోతున్నామన్న బాధతో వైసీపీని వీడారు. వైసీపీని నెల్లూరుజిల్లా నుంచి తరిమికొట్టి, టీడీపీ, జనసేన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తిచేస్తున్నాం.

## జగనన్న సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రామిరెడ్డి.

**కావలి మేజర్ న్యూస్:**కావలి రూరల్ మండలం ఆముదాల దిన్నె గ్రామంలో మంగళవారం జగనన్న సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి తమ పేర్లు నమోదు చేసుకొని భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, కార్పొరేటర్ వైద్యశాలకు దీటుగా పేద ప్రజలకు ఈ జగనన్న సురక్ష కార్యక్రమం చాలా మంచి పథకం అని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలోనే అభివృద్ధి ఉందని అలాగే రామాయపట్నం పోర్ట్, జువ్వలదిన్నె షిప్పింగ్ హర్బర్ అన్నీ కూడా ఆయన పాలలోనే అభివృద్ధి జరుగుతున్నాయని మరల రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చూస్తామని, రాష్ట్రాన్ని ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు యువతకు ఉపాధి కూడా కల్పిస్తే అందుకు అన్ని విధాల చర్యలు



తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదవ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణం ట్రంకు రోడ్ లోని డిఆర్ నారాయణ కళ్యాణమండపం నందు మంగళవారం యాదవ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ను ఎఎంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగల శ్రీనివాస్ కిరణ్, పట్టణ బిజెపి అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, సన్నిబోయిన నారాయణ సమాధి వెంకటకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యాదవ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ చేస్తున్న సేవలను వారు అభినందించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను, అలాగే కరోనా సమయంలో వారు అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వై ఈ పి ఏ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బూచి మధుసూదన్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి మేక మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు గొబ్బిళ్ళ కృష్ణయ్య కావిల్ డివిజన్ కన్వీనర్ గోరంట్ల రమణయ్య, వంటేరు మాధవరావు, గౌతనబోయిన సుబ్రహ్మణ్యం మరియు ఉపాధ్యాయులు ఉద్యోగులు ప్రొఫెషనల్స్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె.



**కావలి మేజర్ న్యూస్ :**కావలి పట్టణంలో మున్సిపల్ కార్మికుల తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ, రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మె నేటికీ 15వ రోజుకి చేరింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులు గత 15 రోజుల నుండి సమ్మె చేస్తుంటే ఈ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల పట్లచాలా దారుణంగా వ్యవహరిస్తుందని, ముఖ్యమంత్రి చెప్పిన హామీలను అమలు చేయాలని కార్మికులు కోరుతుంటే ముఖ్యమంత్రి చేసిన వాగ్దానాలను కూడా అమలు చేయకుండా పనికి తగిన వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం కార్మికులు చేత ఎక్కువ పనులు చేయిస్తుందని ఇది ఎక్కడ న్యాయమని ఇప్పటికైనా ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తురక సీనయ్య, బిడదల మహేష్, పోలయ్య, ఒంగోలు రమేష్, మహిళా నాయకులు రాజ్యలక్ష్మి, చిన్నమ్మ, రాజేశ్వరి, అనిత, జ్యోతి తో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## ముసునూరు ఆలయానికి విరాళం అందించిన పసుపులేటి సుగుణమ్మ.



**కావలి మేజర్ న్యూస్:** కావలిపట్టణంలో ఎన్నికలు సమీపిస్తుండగా అభ్యర్థులుగా బరిలో దిగాలనుకునే నాయకులు ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగిన రోడ్డు ప్రమాదాలు జరిగిన ఎవరైనా అనారోగ్యంతో ఉన్న నాయకులు కానీ ప్రజలకు కానీ పోటీల మీద వారి కుటుంబాలను పరామర్శించి వారికి తోచిన ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుంది. ఆ రీతిగానే కావలి పి ఎస్ ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పసుపులేటి సుధాకర్ సతీమణి ముసునూరు మా లక్ష్మమ్మ ఆలయంలో సంక్రాంతి ఉత్సవాలకు రెండు లక్షల రూపాయలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అలాగే అడగగానే మాకు విరాళం అందించిన పిఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి కుటుంబానికి కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ చేయూత.



**కావలి మేజర్ న్యూస్:** కావలిరూరల్ మండలం గౌరవరం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన నాలుగు కుటుంబాలకు కావలి రెడ్ క్రాస్ తక్షణ సహాయం అందించారు. ఈ సందర్భంగా కావలి రెడ్ క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్న ప్రసన్నాంజనేయులు మాట్లాడుతూ ,కావలి తాసిల్దార్ మాధవరెడ్డి సూచనలు మేరకు అగ్గి ప్రమాద బాధితులైన దాసరి సుజాత, దాసరి పోలమ్మ, జగన్నాథం శారద, పట్టా కోటేశ్వరి కుటుంబాలకు తక్షణ సహాయంగా వంట పాత్రలు ,సభ్యులు నూనె, నిత్యవసర సరుకులు మరియు హైజిన్ కిట్లను అందజేస్తున్నామని తెలిపారు. విపత్తు సంభవించిన వెంటనే సమాచారం ఇస్తే బాధితులకు అండగా నిలుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చింతం బాబు రెడ్డి రెడ్ క్రాస్ సిబ్బంది మధుసూదన్ రెడ్డి, ప్రమోద్, పద్మావతి, అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.